ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ15-08-2025 సమయం:13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత శత స్వాతంత్ర్య దినోత్సవం నాటికి రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్- 2047 డాక్యుమెంట్ తయారు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

2. రాష్ట్ర అభివృద్ధికి , రైతుల సంక్షేమా నికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

3. రాష్ట్ర వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి , ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

4. రాబోయే రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

**స్వాతంత్ర్య దినోత్సవం- గోల్కొండ:**

దేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో 2047 నాటికి తెలంగాణ కీలక పాత్ర పోషించేలా తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ను వచ్చే డిసెంబరులో ఆవిష్కరించనున్నట్లు ముఖ్యమంత్రి A. రేవంత్ రెడ్డి చెప్పారు. శత స్వాతంత్ర్య దినోత్సవం నాటికి రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ -

2047 రూపుదిద్దుకుంటోందని చెప్పారు. యావత్ తెలంగాణ అభివృద్ధికి ఇది మాస్టర్ ప్లాన్ కాబోతోందని స్పష్టం చేశారు.

**( Soundbyte- CM on Raising 2047)**

హైదరాబాద్ గోల్కొండ కోటలో జరిగిన అధికారిక కార్యక్రమంలో జాతీయ జెండా ఎగురవేసి సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రజలు సుఖ శాంతులతో , స్వేచ్ఛాయుత వాతావరణంలో ఆనందకర జీవన విధానానికి తెలంగాణ రైజింగ్ విజన్ హామీ ఇస్తుందని చెప్పారు. హైడ్రా సత్ఫాలితాన్ని ఇస్తోందని చెపుతూ ఇప్పటివరకు 13 పార్కులను , 20 చెరువులు సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించిందని, 30 వేల కోట్ల రూపాయిల విలువైన ప్రభుత్వ భూములను కాపాడినట్లు చెప్పారు. హైదరాబాద్ లో వరద నీటిని మళ్లించటంలో హైడ్రా బలంగా పనిచేస్తోందని చెప్పారు.

**(Soundbyte- CM on Hydra)**

**సీఎం యాడ్**

అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ పనితీరును ప్రదర్శించిన దాదాపు 25 మంది పోలీసు అధికారులు, ఇతరులకు ముఖ్యమంత్రి పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా , రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శిస్తూ , 30కి పైగా కళా రూపాల కళాకారులు గోల్కొండ బురుజులపై జరిపిన ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ కు కోటి రూపాయిల నగదును ముఖ్యమంత్రి బహూకరించారు.

------- MSL

**భట్టి విక్రమార్క**

రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ , గత ప్రభుత్వాల

వైఫల్యాలను అధిగమించి ముందుకు  వెళ్తున్నామని చెప్పారు. ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన వేడుకల్లో విక్రమార్క జాతీయ జెండాను ఎగురవేశారు.
(పీటీసీ, ఖమ్మం)

**గవర్నర్-వేడుకలు**

గవర్నర్ **జిష్ణు దేవ్ వర్మ**  రాజ్ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు ,  దేశ పౌరులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాగునీరు  , సాంకేతికత, కృత్రిమ మేధస్సు, ఔషధాలు, బయోటెక్నాలజీ రంగాలలో సాధించిన విజయాలను గవర్నర్ ప్రశంసించారు.

(పీఎన్)

**హైకోర్టు**

రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ  , గత ఏడాది సెప్టెంబర్ నుంచి జరిగిన నాలుగు జాతీయ లోక్ అదాలత్‌లలో 55 లక్షల 20వేల పైగా కేసులు పరిష్కారమయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో 13 కొత్త జిల్లా కోర్టుల సముదాయాలను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం   1,053  కోట్ల రూపాయలను మంజూరు చేసిందని  ,  ఈ ఆర్థిక సంవత్సరంలో కోర్టు భవనాలు, ఇతర సముదాయాల నిర్మాణం కోసం 16 కోట్ల రూపాయిల కు పైగా కేటాయించినట్లు వివరించారు.

**(బైట్ చీఫ్ జస్టిస్)**

అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి , బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డి , పలువురు న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు హాజరయ్యారు.
--SAPTAGIRI

**కిషన్ రెడ్డి**

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఢిల్లీలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వేలాది మంది త్యాగాలను స్మరించుకున్నారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ విజయానికి కృషి చేయాలని, పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను పరిష్కరించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు -లీడ్**

రాష్ట్రవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, పోలీస్ అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి , ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

నల్లగొండలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి, స్వాతంత్ర్యోద్యమ త్యాగధనులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు.
-సూర్యాపేట లో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జెండా ఎగురవేసి, ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు, లబ్ధిదారులకు ప్రభుత్వ ఆస్తులు పంపిణీ చేశారు.

-మహబూబ్‌నగర్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. జాతీయ జెండాను ఎగురవేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

-వనపర్తి జిల్లాలో రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. రైజింగ్ తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

-నిర్మల్ లో రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ రాజయ్య, కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు.

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్లలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఎగురవేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వేములవాడ ఆలయ ఈవో కూడా పతాక ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

-మేడ్చల్ మల్కాజిగిరిలో ప్రభుత్వ సలహాదారు కేశవరావు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు.

**యాడ్ వేడుకలు**

- నాగర్‌కర్నూల్ లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి జెండా ఆవిష్కరించారు.

- కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

-నారాయణపేట జిల్లా మక్తల్ లోని పశుసంవర్ధక , క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జాతీయ జెండాను ఎగురవేశారు.

- మెదక్ జిల్లా లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

-యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.

-ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ... పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

-సిద్ధిపేట జిల్లాలో రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

-మంచిర్యాల జిల్లా కలెక్టరేట్లో ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

(డెస్క్, పీటీసీ , నల్లగొండ, సూర్యాపేట,మేడ్చల్, నిర్మల్, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, సిరిసిల్ల, కొత్తగూడెం, నారాయణ పేట , యాదాద్రి భువనగిరి , ఆసిఫాబాద్, సిద్ధిపేట, మంచిర్యాల)

**స్పీకర్ - వికారాబాద్**

వికారాబాద్ జిల్లాలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని అన్నారు. ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.
(పీటీసీ, వికారాబాద్)

**వాతావరణం**

రాబోయే రెండు రోజుల పాటు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు ఆదిలాబాద్ , జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కొమురంభీం ఆసిఫాబాద్ , మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్,

ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవవచ్చని ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

(డెస్క్)